# కథాకేళి



మేఘశ్యామ్ వెంటనే.

"అవును. 'నేరము-శిక్ష' " మళ్ళీ నవ్వాను చిన్నగా.

"అతనెంతిస్తున్నాడో నీ కంతకి రెట్టింపు ఇస్తాను. నన్ను బదులు అతన్ని చంపు" చెప్పాడు మేఘశ్యామ్. తర్వాత నా వంక బలహీనంగా నవ్వుతూ చూశాడు.

తల అడ్డంగా వూపాను.

"ఊహూ. అది సాధ్యం కాదు. నిన్ను ఏ కారణంగా చంపకపోయినా నాకు చావు తప్పదు".

"అంటే నీవు ఏదయినా ఆర్గనై

# నేరము—శిక్ష

మనుషుల్ని రక్షిస్తుంటాను. ప్రాణాల్ని రక్షించే నన్ను నీవు చంపడం భావ్యం కాదు" చెప్పాడు.

"చర్చ అనవసరం. ఛాయిస్ ఏదయినా వుందా? లేక నాకే వది లేస్తావా ఆ పని?" అడిగాను.

"నీకు కోరినంత డబ్బిస్తాను. నన్ను చంపక. నన్ను నీవు కనుక్కోడానికి ఋందే ఈ ప్రదేశం వదిలిపెట్టి వెళ్ళి

విరుచుకు పడిపోయాడు.

ఆయన మరణించాడన్న సంగతి రూఢి చేసుకున్నాక బ్రీఫ్‌కేస్ మూశాను. దాన్ని చేతిలోకి తీసుకుని నిటారుగా నించుంటూ చూశాను బ్రీఫ్‌కేస్ పక్కనే వున్నదాన్ని.

తాచుపామది. నల్లగా నిగనిగ మెరుస్తోంది. నా చేతిలోని రివాల్వర్ దాని వైపు తిరిగేలోగానే దాని కాటు నా నుదుటి మీద పడింది. బాధగా అరుస్తూ వెనక్కి పడ్డాను. లేచి చూసే సరికి అది మాయం అయింది. నుదుటి మీద విషం కక్కిన చోట మంట.

## మల్లాది వెంకటకృష్ణమూర్తి

నా మోటర్ సైకిల్ వేగం తగ్గించాను, ముందు వెళ్తున్న జీప్ ఆగడంతో. అది దుమ్ము రేపడం ఆగడంతో ఆగిందని గ్రహించాను. నా మోటర్ సైకిల్‌ని ఓ చెట్టుకి ఆనించి గబగబ నా బ్రీఫ్‌కేసుతో పక్కనే వున్న కొండ ఎక్కాను.

హఠాత్తుగా చేతిలో రివాల్వర్‌తో ఎదురుపడ్డ నన్ను గమనించిన డాక్టర్ మేఘశ్యామ్ మొహంలో మొదట ఆశ్చర్యం, తర్వాత భయం ప్రవేశించాయి. నావంక నా చేతిలోని రివాల్వర్ వంక ఆదుర్దాగా చూస్తూ అడిగాడు-

"ఎవరు నువ్వు?"

"తెలుసుకుని నీ కెలాంటి వుపయోగం లేదు. ఇంక కొన్ని క్షణాల్లో చావబోతున్నావు" చెప్పాను.

"నే నెవరనుకుంటున్నావు?" అడిగాడు తడబడుతూ.

"డాక్టర్ మేఘశ్యామ్. ప్రతి ఆదివారం ఈ కొండ మీదికి పిక్నిక్‌కి వస్తుంటావు. నిజానికి నీ ప్రియురాలిని రహస్యంగా కలుసుకోడానికి. ఆమె ఇంకో అరగంటలో వస్తుంది."

"నీకెలా తెలుసు?" అడిగాడు ఆశ్చర్యంగా.

"నీ ప్రియురాలి భర్త ద్వారా" నవ్వాను.

"అతనే నన్ను చంపడానికి నిన్ను నియమించాడా?" అడిగాడు

జేషన్‌కి పని చేస్తున్నావా?"

"అవును"

"టూ బేడ్. నీ ఆర్గనైజేషన్ గురించి నాకు తెలిస్తే అతన్నే లేపేయించేవాడిని" చెప్పాడు మేఘశ్యామ్ నల్లగా.

నా బ్రీఫ్‌కేస్‌ని కింద వుంచి, డాక్టర్ మీంచి దృష్టి మరల్చకుండా బ్రీఫ్‌కేస్ మూతని తీశాను. దాన్లోని రివాల్వర్, ధనుస్సు, బాణాలు, కత్తులు, తాడు, విషం బాటిల్స్ మొదలయిన వాటి వంక చూశాడు మేఘశ్యామ్.

"ఎలాంటి చావు కావాలి? కత్తా? విషమా? ఉరా? తుపాకి గుండా?" అడిగాను.

"బేంక్ కేషియర్‌ని చందకి చిల్లర అడిగితే ఏభైలా, ఇరవైలా, పదులా, అయిదులా అని అడిగినంత మామూలుగా అడుగుతున్నావ్" ఫిర్యాదు చేస్తున్నట్టుగా చెప్పాడు డాక్టర్.

చిన్నగా నవ్వాను.

"ఆఖరి కోరిక తీర్చడం జెంటిల్‌మేన్ అయినవాడు చేసేది కాబట్టి..." చెప్పాను.

"ఈ చుట్టుపక్కల వంద కిలోమీటర్ల దూరంలో ఇంకో డాక్టరంటూ లేడు. ఈ ప్రాంతాల్లో నల్లతాచులు అధికం. రోజుకో కేసయినా వస్తుంటుంది. ఏంటీ-టీనమ్ ఇచ్చి పశువుల్ని,

పోయానని నీ బాస్‌కి చెప్పు. నేను ఇవ్వాళే ఖాళీచేసి వెళ్లిపోతాను. వెళ్ళక పోతే రేపు చంపు".

"నో. సారీ".

"నేను తాచుపాము కాటేసిన ఓ మనిషికి ఏంటీ-టీనమ్ ఇంజక్షన్ ఇవ్వడానికి వెళ్తున్నాను. ఆ సంగతి రాసిన చీటీ నా ప్రియురాలికి కనబడేలా పెట్టి వెళ్దామని వచ్చాను. కావాలంటే నువే చదివి చూడు" జేబులోంచి ఓ కాగితం తీసి చూపించాడు.

"అవు, పులి కథలోలా నన్ను నమ్మమంటావా?" నవ్వాను.

"ఇప్పుడు నీవు నన్ను చంపితే ఇద్దర్ని చంపినట్టు- నన్ను, ఆ రోగిని"

నా చేతిలోని రివాల్వర్ మూడు సార్లు పేలింది. డాక్టర్ మేఘశ్యామ్ గుండెలోంచి ఒకటి, వూపిరితిత్తుల లోంచి ఒకటి, మెడలోంచి ఇంకొకటి దూసుకుపోయాయి గుళ్ళు. చిన్నగా కేక వేశాడు. మెడలోకి మూడో గుండు తగలగానే ఆ అరుపు ఆగిపోయింది.

నా గుండె గుభేలుమంది. నన్ను కాపాడగలిగేది ఒక్క డాక్టరే. ఆయన్ని కొన్ని క్షణాల క్రితమే చంపాను. చుట్టు ప్రక్కల వంద కిలోమీటర్ల దూరంలో ఎక్కడా డాక్టర్ లేడు. కాని ఆయన దగ్గర ఏంటీ-టీనమ్ వుందన్నాడు. గబగబ ఆయన జేబులు వెదికాను. జేబులు ఖాళీ.

కింద జీప్‌లో వుండి వుంటుంది. గబగబ కొండ దిగాను. జీప్‌లో ఆయన మందుల పెట్టె వుంది. తెరిచి చూశాను. దాదాపు ఏభై రకాల ఇంజక్షన్ బాటిల్స్ వున్నాయి. అందులో ఏది తాచుపాము కాటు నుంచి కాపాడే ఏంటీ-టీనమో తెలీలేదు. ఒకో బాటిల్ తీసి చూశాను. కొన్నిటికి లేబుల్స్ లేవు. నుదుటి మీద కాటు పడింది కాబట్టే మెదడులోకి విషం త్వరగా ఎక్కుతోంది. నాలిక పిడచకట్టుకు పోతోంది. నోట్లోంచి తెల్లటి నురగ వస్తోంది. కళ్ళ నసకలు కమ్ముతున్నాయి. నేను డాక్టర్ని చంపకుండా వుండా.....

